# ప్రజలే.. బీఆర్ఎస్ బలం, బలగం

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- అల్లాదుర్గంలో పార్టీ కార్యాలయం ప్రారంభం



అల్లాదుర్గంలో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఫరూఖ్ హుస్సేన్, ఎమ్మెల్యే క్రాంతికిరణ్

అల్లాదుర్గం, అక్టోబర్ 25 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఎన్నికల ఇన్‌చార్జి పరూఖ్‌హుస్సేన్ అన్నారు. అల్లాదుర్గం మండలకేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌కు ప్రజల ఆశీస్సులు ఉన్నాయని, మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. మా బలం మా కార్యకర్తలు.. మా బలగం నా తెలంగాణ ప్రజలు అన్నారు. ప్రజల ఆశీస్సులతో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, విపక్షాలకు తగిన గుణపాఠం తప్పదన్నారు. అప్‌కి బార్.. బీఆర్ఎస్ సర్కార్ అని నినదించారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే బోర్డ్ మెంబర్ కాశీనాథ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జైపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు నర్సింహులు, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- మెదక్ డీఆర్డీవో శ్రీనివాస్



కాట్రియాలలో కూరగాయల మార్కెట్‌ను పరిశీలిస్తున్న డీఆర్డీవో

రామాయంపేట, అక్టోబర్ 25 : ప్రభుత్వ పనులు చేసే కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని డీఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. రామాయంపేట మండలంలోని కాట్రియాల, లక్ష్మాపూర్ గ్రామాలను బుధవారం సందర్శించి, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాట్రియాల గ్రామంలో రూ.10లక్షల ఈజీఎస్ నిధులతో కూరగాయల మార్కెట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ.5లక్షల పంచాయతీ నిధులు మొత్తం రూ.15లక్షలతో కూరగాయల మార్కెట్‌ను పూర్తి చేస్తామన్నారు. లక్ష్మాపూర్ గ్రామంలో 'మనఊరు-మనబడి' పనుల్లో భాగంగా చేపట్టిన ప్రహరీని పరిశీలించారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆయన వెంట ఏపీవో శంకర్ ఉన్నారు.

# విజయమే లక్ష్యం..

- ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ఇంటికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం



ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డితో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ) : ఒకరు సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి.. మరొకరు సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి. ఒకప్పుడు వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉండేవి. మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఎమ్మెల్యే హోదాలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటే.. మరోవైపు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మరో కార్యక్రమంలో పాల్గొనేవారు. వీరిద్దరి మధ్య రాజకీయ విభేదాలు తారస్థాయిలో ఉండేవి. బీఆర్ఎస్‌లో ఉంటూనే ఎడమొహం, పెడమోహంగా ఉన్నారు. రెండేండ్లుగా మెదక్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ తనకే ఎమ్మెల్యే టిక్కెట్ వస్తుందని ఆశపడ్డారు ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి. అయితే, బీఆర్ఎస్ అధిష్ఠానం సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికే టికెట్ కేటాయించింది. టికెట్ ఆశించి భంగపడ్డ అసంతృప్తులతో ఉన్నవారితో మాట్లాడి, కలిసికట్టుగా ప్రచారం చేయాలని సీఎం కేసీఆర్ సూచించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ తనను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దసరా పండుగ సందర్భంగా హవేళీఘనపూర్ మండలం కూచన్‌పల్లిలోని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ఫాంహౌస్‌కు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇద్దరు కలిసికట్టుగా పని చేస్తే బీఆర్ఎస్‌లో జోష్ పెరుగుతుందని కార్యకర్తలు అంటున్నారు. దీంతోపాటు పద్మాదేవేందర్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# నర్సాపూర్‌లో పోలీసుల కవాతు

- ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలి
- స్వేచ్ఛాయుత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి
- ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు
- మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నర్సాపూర్ పట్టణంలో నిర్వహించిన పోలీసు కవాతులో మాట్లాడుతున్న ఎస్పీ రోహిణిప్రియదర్శిని

నర్సాపూర్, అక్టోబర్ 25 : జిల్లాలో నవంబర్ 30న జరిగే శాసన సభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహ ణకు ప్రజలంతా సహకరించాలని మెదక్ ఎస్పీ రోహిణిప్రియదర్శిని కోరారు. ఎన్నికల ముందస్తు చర్యల్లో భాగంగా నర్సాపూర్ పట్టణంలో ప్రధాన చౌరస్తా నుంచి బస్టాండ్ మీదుగా పోలీస్‌స్టేషన్ వరకు జిల్లా పోలీసు, కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. కవాతును ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లావ్యా ప్తంగా పోలీసు ఫ్లాగ్‌మార్చ్, ఏరియా డామినేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, బాధ్యతగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లను ప్రలోభపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ఎన్నికల నిర్వహణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. అల్లర్లు సృష్టించినా, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్ర బలగాలు జిల్లావ్యాప్తంగా కవాతు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కేంద్ర బలగాల అధికారులు, సీఐ షేక్ లాల్‌మాదర్, ఎస్సై శివకుమార్, సర్కిల్ ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల్లో విస్తృతంగా వాహనాల తనిఖీ

మెదక్ అర్బన్, అక్టోబర్ 25 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ రోహిణిప్రియదర్శిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రూ. 9,55,794 విలువైన మద్యం, ఆధారాలు లేని నగదు మొత్తం రూ.1,69,37,558 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, నగదు తరలింపు, మద్యం సరఫ రా, కానుకల పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ అమలు సందర్భంగా ప్రజలు రూ.50వేల నగదు కంటే ఎక్కువ మొత్తం తీసుకెళ్లవద్దని, సరైన ఆధారాలతోనే నగదును తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికలను స్వేచ్ఛగా నిర్వహించడమే లక్ష్యంగా పోలీస్‌శాఖ పని చేస్తున్నట్లు తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**TELECALLERS కావలెను**

★ శ్రీ సిద్ధి వినాయక వెంచర్స్: 1st Ward, ఔరంగాబాద్, మెదక్ మున్సిపాలిటీ వారికి తెలుగు/హిందీలో వాక్పటుత్వమున్నవారు Walk in Interview attend కాగలరు. 9440494780.
NT-310185

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# కలిసికట్టుగా పనిచేద్దాం.. మెజార్టీ సాధిద్దాం

- సీఎం కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం
- ఇరవై ఏండ్ల కింద మంత్రిగా ఉన్న రోజుల్లో హల్దీవాగుపై చెక్‌డ్యాం నిర్మాణానికి కృషి
- ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి



మనోహరాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతున్న ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి

మనోహరాబాద్, అక్టోబర్ 25 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, సీఎం కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డితో కలిసి ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని, రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఇరవై ఏండ్ల కిందట కేసీఆర్ మంత్రిగా ఉన్నప్పుడే ఉమ్మడి మెదక్ జిల్లాలో పారుతున్న హల్దీవాగుపై చెక్‌డ్యాంల నిర్మాణం కోసం కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు సహకరించారన్నారు. అంతేకాకుం డా తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతాంగానికి, వ్యవసాయానికి పెద్దపీట వేశారన్నారు. కేంద్రం, ప్రతిపక్షాలు అడ్డుపడినా పట్టు విడవకుండా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి 24 గంటలపాటు వాగుల్లో, చెరువుల్లో నీరు ఉండే విధంగా చేశారని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 60 ఏండ్ల చరిత్రలో ఏ ప్రభుత్వం చేయలేని సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశారన్నారు. ప్రతి ఇంటిలో ప్రభుత్వ పథకాలను అందుకున్నవారు ఉన్నారన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలను వివరించాలని దిశానిర్దేశం చేశారు. కలిసికట్టుగా పని చేసి బీఆర్ఎస్ అభ్యర్థులకు భారీ మెజార్టీని కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ర్యాకల కృష్ణాగౌడ్, ఉప సర్పంచ్ ధర్మేందర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జావిద్ పాషా, నాయకులు రాహుల్‌రెడ్డి, పంజా భిక్షపతి, నరాల పెంటయ్య, పాలాట రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


# REQUIRED STAFF

**CIVIL ENGINEER**

- Should be a B.E. (Civil) or Diploma in Civil Engineering with more than 5 years experience having sound understanding of Building Construction.
- Should be well conversant in project planning, cost control and quality monitoring.

**ACCOUNTANTS**

- Minimum B Com. Role entitles handling of day-to-day accounts, books keeping, banking, bill passing, taxation, audit assistance. Experience of working on Tally & ERP counts

**FEMALE RECEPTIONIST**

- Graduate with fluent in English, Hindi & Telugu. Well Groomed with good communication and interpersonal skills

**FEMALE TYPIST**

- With hi speed computer typing. Should have good grasp of English, Candidate is required to draft Various types of documents in English and also experience in MS Office, Word & Excel is a must.

**OFFICE EXECUTIVE**

- Any Graduate with knowledge & experience of office administration & Field work for a minimum of 5 years.

**INTERVIEW TIMINGS :**

**10:00 am to 12:30 pm on FRIDAY 27-10-2023 at Our Office**

Gupta Realty - Since 1998
A Team of Real Estate Professionals

Flat No.110, Vibhavari Towers, Huda Trade Centre, Seri Lingampally, Hyderabad-500 019.

Cell : 9346188061 / 9866188061

Email: guptarealtytelangana@gmail.com
Website : guptarealty.com